

ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

## కమలాపురంలో పట్ట పగలు చోరీ

మంగపేట డిసెంబర్1: మండలంలోని కమలాపురం గ్రామంలోని గుడ్డెలు గులపల్లి ప్రాంతంలో ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు పెద్దమొత్తంలో నగదు, బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. గుడ్డెలుగులపల్లిలో నివాసముంటున్న ఎనగందుల లక్ష్మణ్ తన భార్య రజితలో గ్రామంలోని ఆర్‌పీహెచ్ కాలనీలో తన మామ గూడెల్లి సత్యం కొత్తగా నిర్మించు కుంటున్న ఇంటి దర్వాజ పూజా కార్యక్రమానికి వెళ్లారు. దర్వాజ ఎత్తే కార్య క్రమం అయిపోయాక సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా, ఇంట్లోని బీరువా పగలగొట్టి ఉంది. అందులో దాచుకున్న రూ.4.1 లక్షలు, బంగారం కనిపిం చలేదు. టాటామ్యాజిక్ వాహనం కొనుగోలు కోసం అప్పు తెచ్చి దాచుకున్న డబ్బు, బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని ఈ సందర్భంగా బాధి తుడు వాపోయాడు. ఈ మేరకు మంగపేట స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీ సులు చోరీ చేసిన ప్రదేశాన్ని పరిశీలించారు.

## చికిత్స పొందుతూ ఆపరేటర్ మృతి

గీసుగొండ, డిసెంబర్ 1 : చికిత్స పొందుతూ ఆపరేటర్ మృతి చెందిన ఘటన మండలంలోని శాయంపేట టెక్స్‌టైల్ పార్కులో జరిగినట్లు సీఐ రామకృష్ణ తెలి పారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సింగరావ్ జిల్లా వడిగడి తాలుక గిదేర్ గ్రామా నికి చెందిన రామయన్ ప్రసాద్‌యాదవ్ (23) 9నెలలుగా టెక్స్‌టైల్ పార్కులోని గణేశా కంపనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గతనెల 23న కంపనీలో పనిచే స్తుండగా దారం బెల్ నడుముపై పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో తోటి కార్మికులు కంపెనీ అంబులెన్స్‌లో వరంగల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి తండ్రి సిపాయ్‌లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## శాయంపేటలో 86శాతం పోలింగ్

శాయంపేట : అసెంబ్లీ ఎన్నికలకు జరిగిన పోలింగ్‌లో శాయంపేట మండ లంలో భారీగా ఓటింగ్ జరిగింది. గురువారం రాత్రి 8గంటల వరకు కూడా కొ న్ని పోలింగ్ కేంద్రాల్లో ఓట్లేశారు. మండల వ్యాప్తంగా 86శాతం పోలింగ్ నమో దైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 ఎన్నికల్లో 77.82 శాతం పోలింగ్ జరిగింది. దీనిని మించి ఈసారి పది శాతం మేరకు పోలింగ్ పెరగడంతో పార్టీల నేతలు లెక్కల్లో మునిగారు. మండలంలో 42పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరి గింది. మండలంలో 33,459 మంది ఓటర్లు ఉండగా 28,547 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాత్రి వరకు కొప్పుల, మైలా రం, శాయంపేట, వసంతాపూర్ గ్రామాలతో పా టు మరికొన్ని గ్రామాల్లోనూ వందల సంఖ్యలో క్యూలో ఉండి ఓటు వేశారు. ఇలా రాత్రి వరకు ఓటేసిన ఓటర్లే మెజా ర్టీని నిర్ణయించే అవకాశం ఉ న్నట్లు తెలుస్తోంది. వీరంతా ఏ పార్టీకి ఓటేశారన్న లెక్కలను పార్టీల నేతలు చర్చ పెడుతున్నారు. మండలంలో అత్యధికంగా సాధ నపల్లిలో 94శాతం ఓటింగ్ నమోదైంది ఇక్కడ 587మంది ఓటర్లకు 551మంది ఓటేయడం విశేషం. ప్రగతిసింగారంలో 292, 293, కొత్తగట్టుసింగారంలో 91 శాతం ఓటింగ్ నమోదైంది. అలాగే సూర్యనాయ క్ తండా, రాజుపల్లి, నేరేడు పల్లి 296పీఎస్ లో, పత్తిపాకలోని 299పీఎస్, మైలారం 304పీఎస్, సూరం పేట, వసంతపూర్‌లో 90శాతం పోలింగ్ నమోదైంది. గట్లకానిపర్తి 316పీఎస్, మైలారం 303, హుస్సేన్‌పల్లి, నేరేడుపల్లి 295 పీఎస్‌లలో 89శాతం ఓటు హక్కు వినియోగించుకున్నా రు. అతితక్కువగా కొప్పులలోని 277పీఎస్‌లో 75 శాతం, కొప్పుల 276, 279 పీఎస్‌లలో 79శా తం, శాయంపేట 306లో 76శాతం, 307, 308 లో 78శాతం పోలింగ్ న మోదైనట్లు తెలిపారు. అయితే 36పోలింగ్ బూత్‌లలో 80శాతానికిపైగా పోలింగ్ జరిగినట్లు తెలుస్తున్నది. 2018లో 32,564 మంది ఓటర్లకు 25,344మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



గేదె వద్ద రోదిస్తున్న రైతు దంపతులు

గూడూరు, డిసెంబర్ 1: విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని భూపతిపేట గ్రామంలో శుక్ర వారం జరిగింది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు పొగులకొండ సారయ్య ఉదయం గేదెలను మేపేందుకు గ్రామ శివా రుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి గేదె మృతి చెందింది. దాని విలువు రూ.70వేలు ఉంటుందని, తాము ఆర్థికంగా నష్టపో యామని, ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలి

**జిల్లా ఎయిడ్స్ ని యంత్రణ అధికారి పోరిక రవీందర్‌నాయక్**



ములుగురూరల్ : వైద్య సిబ్బందికి జ్ఞాపికను అందజేస్తున్న డాక్టర్ రవీందర్

ములుగురూరల్, నవంబర్ 1 : ఎయిడ్స్ నివారణలో సమాజం పాత్ర ఎంతో ఉందని, ప్రజలంతా ఎయిడ్స్ ని యంత్రణకు కృషి చేయాలని ములుగు జిల్లా ఎయిడ్స్ ని యంత్రణ అధికారి పోరిక రవీందర్‌నాయక్ సూ చించా రు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు ప్రభుత్వ దవాఖానలో వైద్య సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేసిన వైద్య సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లా డుతూ ఎయిడ్స్ అనేది అంటు వ్యాధి కాదని, అంటించు కునే వ్యాధన్నారు. ఎయిడ్స్ నాలుగు రకాలుగా వ్యాప్తి చెం దుతుందని, దీనిలో అరక్షిత లైంగిక సంపర్కంతో, కలు షితమైన రక్తమార్పిడితో, కలుషిత సూదులు వాడడంతో, హెచ్‌ఐవీ సోకిన తల్లి నుంచి బిడ్డకు వ్యాపిస్తుందని తెలి పారు. ఎయిడ్స్ సోకకుండా ఉండాలంటే వీటన్నింటిని ని రోధించేందుకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్య క్రమంలో ప్రభుత్వ దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెం ట్ జాన్సన్, ఐసీటీసీ కౌన్సిలర్ కుమార్‌సింగ్, వెంకటే శ్వర్లు, వైద్యులు ప్రవీణ్‌రెడ్డి, విపిన్, సిబ్బంది తరుపత య్య,సాంబయ్య, జయరాజు, సంజీవరావు పాల్గొన్నారు.

### వాజేడులో ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవ ర్యాలీ

వాజేడు : ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవ సం ద ర్భంగా శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద నుంచి వేప చెట్టు సెంటర్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కు మ్రం మహేందర్, హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసి స్టెంట్ శేఖర్, ఎల్‌టీ రాజినికాంత్, ఫార్మాసిస్టు మని షా, ఏఎన్ఎం, కన్యాకుమారి, రాజేశ్వరి, లలితకుమారి, ఛాయాదేవి పాల్గొన్నారు.

### మంగపేటలో..

మంగపేట : ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలని, దీని కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ప్రజల్లో అవగా హనను పెంపొందించుకోవాలని చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు యమున, వేణు పిలుపునిచ్చారు. ప్రపం చ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవా రం వైద్య సిబ్బంది ర్యాలీ తీశారు. అనంతరం నిర్వహిం చిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిబ్బందికి సూచ నలు చేశారు. వివిధ విభాగాల ఉద్యోగులు, సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



వాజేడులో ర్యాలీ తీస్తున్న వైద్యసిబ్బంది..




మంగపేట : చంచుపల్లిలో ర్యాలీ తీస్తున్న వైద్య సిబ్బంది

## వైభవంగా కార్తీక మాస పూజలు

పరకాల, డిసెంబర్ 1: పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర ఆలయంలో కార్తీక మాస పూజలు వైభవంగా జరిగాయి. శుక్ర వారం శైవాగమ పండితుడు కోమాళ్లపల్లి సంతప్‌కుమార్‌శర్మ ఆధ్వర్యలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రగధిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశ దీపోత్సవ మహాఅన్నదాన కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంక టేశ్వర్లు, అర్చకులు కోమాళ్లపల్లి నాగభూష ణశర్మ, ఈవో వెంకటయ్య పాల్గొన్నారు.



ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, టీచర్లు

## అ'పూర్వ' సమ్మేళనం

శాయంపేట, డిసెంబర్ 1 : పత్తిపాక గ్రామంలోని రవీంద్ర భారతి పాఠశాలలో చదువుకున్న 2009–10టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ నకిరబోయిన కుమార స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అంతా ఒక్కచోట చేరి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా శాలువాలతో ఘ నంగా సత్కరించారు. కార్యక్ర మంలో అప్పటి ఉపాధ్యాయులు శేషాద్రి మల్లయ్య, వీర గాని సత్యం, పసునుటి రమణయ్య, ఐరబోయిన భిక్షపతి, బండ నిరంజన్‌రెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, కందకట్ల హరి కృష్ణ, ప్రకాశ్, ఎర్ర రాకేశ్‌రెడ్డి, విద్యార్థులు శ్రీకాంత్, ప్రశాంత్, రమేశ్, శృతి, దివ్య, గీత, మహేశ్, సింధుజ, రజిత, రాజు, కిరణ్, శ్వేత, వెంకటేశ్, రజినీకర్, సరిత, సాయిరాం, చిరంజీవి పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో వార్షికోత్సవ పూజలు

గూడూరు, డిసెంబర్ 1: మండలంలోని సాయి మందిరంలో బాబా విగ్రహ ప్రతిష్ఠాపన 30వ వార్షికోత్సవ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. 30 సంవత్సరాల క్రితం కార్తీక మాసంలో బాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయంలో తయోదశి వార్షికోత్సవ పూజలను పూజారి ఆశిష్‌పాండే ఆధ్వర్యంలో వేకువజాము నుంచే నిర్వహించారు. సుప్రభాత సేవ, కాగడహారతి, మూల విరాట్‌కు అభిషేకాలు చేశారు. అనంతరం బాబాకు హారతి ఇచ్చారు. చీర విజయా భిక్షపతి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఏపూరి రవీందర్‌రెడ్డి, చెన్నబోయిన ఉప్పలయ్య, యాదగిరి, పానుగంటి శ్రీనివాస్, ముక్తవరం సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.



సాయిబాబాకు హారతి ఇస్తున్న పూజారి, దర్శించుకుంటున్న భక్తులు